జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 1 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4



# అనాధ పిల్లలను... తల్లిదండ్రులుగా లాలించి పెద్దచేయాలి

–కలెక్టర్ జితేష్ వి పాటిల్

*భద్రాచలం, జనవరి 31 ప్రజాజ్యోతి :*

తల్లిదండ్రులకు భారమై... పెంచి పోషించలేక అనాధలుగా వదిలేసిన చిన్నారులు.. అంగవైకల్యం, చెవిటి, మూగతో చేరిన వారిని భద్రాచలం శిశు గృహ నిర్వాహకులు తల్లిదండ్రులుగా మారి లాలించి పెద్ద చేయడంతో పాటు వారి అలనా పాలనా చూడాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలోని శిశుగృహ అనాధ పిల్లల ఆశ్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమంలో పరిసరాలు, మిగతా 2 లో...






# మొత్తం స్థలం... ప్రభుత్వానిదే..!

- ఇల్లందులో 3 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ
- ఓ విద్యాసంస్థ అధినేతల నిర్వాకం..
- ప్రజాజ్యోతి వరుస కథనాలతో వెలుగులోకి ఈ అంశం
- దీంతో సంబంధిత అధికారులలో చలనం
- దృష్టి సారించిన రెవెన్యూ, మున్సిపాలిటీ శాఖలు
- ప్రాథమిక విచారణలో ప్రభుత్వ భూమేనని నిర్ధారణ..!
- రెండు రోజులలో సర్వే నిర్వహణ
- తదుపరి చర్యలకు సిద్ధమవుతున్న అధికారులు
- ప్రజాజ్యోతి దినపత్రిక పై ప్రశంసలు కురిపిస్తున్న జిల్లావాసులు

2 లో..

ఇల్లందు పట్టణంలో అన్యాక్రాంతమైన సుమారు మూడెకరాల భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీన పరుచుకునే అంశాలు మెరుగ్గా కనబడుతున్నాయి. మున్సిపాలిటీలోని 14 నెంబర్ బస్తి 15వ వార్డులో కొందరు ప్రబుద్ధులు కలిసి సుమారు 3 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కాజేశారు. అయితే దీనిపై వరుస కథనాలు ప్రచురించి ప్రజా జ్యోతి దినపత్రిక ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో అప్రమత్తమైన రెవెన్యూ, మునిసిపాలిటీ అధికారులు సంయుక్తంగా తమ వంతు బాధ్యతను నిర్వహించారు. గత కొంత కాలంగా కబ్జా కోరల్లో చిక్కుకున్న భూమిని విముక్తి కలిగించేందుకు తొలి అడుగు వేశారు.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



# ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్

ముఖ్య అతిధిగా ఎస్పీ రోహిత్ రాజ్

*కొత్తగూడెం క్రైమ్, జనవరి 31 ( ప్రజాజ్యోతి )*

పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని పేర్కొన్నారు. శుక్రవారం హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీసు హెడ్క్వార్టర్స్ నందు 15 రోజుల పాటు సాగిన జిల్లా అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమంలో జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జిల్లా అర్మడ్ సిబ్బంది నుండి మిగతా 2 లో...

# చర్ల పోలీసులకు దక్కిన అరుదైన గౌరవం

- కఠిన సేవా పతకాలు, అంత్రిక్ సురక్ష పతకం పొందిన కానిస్టేబుళ్లు...
- పోలీసులను అభినందించిన చర్ల సీఐ, ఎస్ఐలు



2 లో...

- సింగరేణిలో డైరెక్టర్ల నియామకం, కొనసాగింపు పై సందిగ్ధత..!
- సమయానుసారం జరగని ప్రక్రియ
- సంస్థ వ్యవహారంపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం
- ఇప్పటికే ఓ డైరెక్టర్ పై "అనైతికవేటు"
- నేటితో ముగియనున్న మరో డైరెక్టర్ పదవి కాలం
- మిగిలింది ఇద్దరే..
- గందరగోళంలో కార్మికులు, ఉద్యోగులు




2 లో..

# సంచాలకుల నియామకంపై... ప్రభుత్వం నిర్లక్ష్యం..!

రాష్ట్రానికి మణిహారంల వెలుగొందుతున్న సింగరేణిలో.. సంచాలకుల నియామకం, తదుపరి కొనసాగింపు వ్యవహారపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. సంవత్సరానికి 32 వేల కోట్ల టర్నోవర్, 40 వేల పైచిలుక ఉద్యోగులు కలిగిన సంస్థలో ప్రతి అంశమ సమయానుసారం జరగాల్సి ఉంటుంది. కానీ సింగరేణిలో మాత్రం ఈ విషయాలపై సరైన కార్యచరణ లేకుండా పోతుంది. దీంతో ఆయా స్థాయి ఉద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారు. వాస్తవానికి సంస్థ ఉద్యోగులపరంగా ఉన్నతమైన స్థానం సంచాలకులదే.. వీరికే స్థానచలనం, కొనసాగింపు, ఉద్యోగ భద్రత పైన ఇంతటి సంకోచిత పరిస్థితి నెలకొనిఉంటే.. ఇది కంపెనీ ఉనికికి మరింత ప్రమాదంగా మారే అవకాశం ఉంది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్






(మొదటి పేజీ తరువాయి...)

ఎస్పీ గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు ప్లటూన్ కమాండర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లలో సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారని ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ఎస్పీకి వివరించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు.అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, అట్టి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని స్పష్టం చేసారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీసు శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాకు చెందిన 260 మందికి ఎస్పీ మెడల్స్ ను అందజేశారు. పోలీసు శాఖలో వారి సేవలకు గాను విభాగాల వారీగా కఠిన సేవా, ఉత్తమ సేవా, సేవా పతకాలతో పాటు యాంత్రిక సురక్షా సేవా పతకాలను జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్బీ సిఐలు నాగరాజు, శ్రీనివాస్ అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, హోంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చర్ల పోలీసులకు దక్కిన అరుదైన గౌరవం

*చర్ల, జనవరి 31, ( ప్రజాజ్యోతి ):*

శిక్షణ, నిబద్ధత పాటిస్తూ విధి నిర్వహణలో అంకుఠిత దీక్షతో పనిచేసిన చర్ల పోలీసు కానిస్టేబుళ్లకు అరుదైన గౌరవం దక్కింది.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో పనిచేస్తూ విశిష్ట సేవలు అందించిన పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు పతకాలను ప్రకటించారు.వాటికి సంబంధించిన పతకాలను 15 రోజులుగా జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జరుగుతున్న సాయుధ బలగాల డి మొబిలైజేషన్ పరేడ్ ముగింపు సందర్భంగా విశిష్ట సేవలందించిన పోలీసులకు శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అందజేశారు.ఈ నేపథ్యంలో మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందించిన కానిస్టేబుళ్ళకే రవీంద్ర, బి అప్పలనాయుడు, బి ఉపేందర్, వి అయ్యప్ప లకు కఠిన సేవా పతకాలతో పాటు, అంత్రిక్ సురక్ష పతకాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అందజేశారు. విధినిర్వహణలో విశిష్ట సేవలు అందించి పతకాలు సాధించిన కానిస్టేబుళ్లను చర్ల సీఐ ఏ రాజువర్మ, ఆర్ నర్సిరెడ్డి, పి.కేశవరావు అభినందనలు తెలిపారు.

## అనాధ పిల్లలను తల్లిదండ్రులుగా లాలించి పెద్దచేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పిల్లలకు అందుతున్న సౌకర్యాలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనాధ పిల్లలను పెంచి పోషించడానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఆశ్రమంలో చేరే పిల్లలకు అనాథలం అనే భావన వారి మనస్సుల్లో కలగకుండా సిబ్బంది ప్రేమానురాగాలు చూపించాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ఎక్కడైనా రోడ్లపై తిరుగుతున్న అనాధ పిల్లలను, రైల్వే స్టేషన్ లో కానీ, బస్టాండ్ లో కానీ, నిర్మానుష ప్రదేశాల్లో కానీ అనాధ శిశువులు ఉన్నట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులు తప్పనిసరిగా వారిని ఆశ్రమంలో చేర్పించాలని సూచించారు. ఆశ్రమంలో చేర్పించడమే అధికారుల పని కాదని, ఇక్కడ వారికి అందుతున్న సౌకర్యాలపై ఆరాతీయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో హరికుమారి, ఆశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మొత్తం స్థలం ప్రభుత్వానిదే..!

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 31, (ప్రజాజ్యోతి):*

ఇల్లందు పట్టణంలో అన్యాక్రాంతమైన సుమారు మూడెకరాల భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీన పరుచుకునే అంశాలు మెరుగ్గా కనబడుతున్నాయి. మున్సిపాలిటీలోని 14 నెంబర్ బస్తి 15వ వార్డులో కొందరు ప్రబుద్ధులు కలిసి సుమారు 3 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కాజేశారు. అయితే దీనిపై వరుస కథనాలు ప్రచురించి ప్రజాజ్యోతి దినపత్రిక ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. దీంతో అప్రమత్తమైన రెవెన్యూ, మునిసిపాలిటీ అధికారులు సంయుక్తంగా తమ వంతు బాధ్యతను నిర్వహించారు. గత కొంత కాలంగా కబ్జా కోరల్లో చిక్కుకున్న భూమిని విముక్తి కలిగించేందుకు తొలి అడుగు వేశారు. ఇల్లందు మునిసిపాలిటీలో కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమణ చేసి విద్య వ్యాపార లావాదేవీలను కొనసాగిస్తున్నారు. అయితే ఆ పరిసర ప్రాంతంలో జన నివాసం తక్కువగా ఉండడంతో ఈ అక్రమార్కులు తమ వక్రబుద్ధిని చూపించారు. సుమారు మూడు ఎకరాల భూమిని తమ కైవసం చేసుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఇందులోనే అనుమతి లేని బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతూ అక్కడి అధికారులకే సవాల్ విసిరారు. ఇది గ్రహించిన ప్రజాజ్యోతి దినపత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ స్థలం, నిర్మాణాలకు సంబంధించి సదరు విద్యా సంస్థ అధినేత వద్ద హక్కు పత్రాలు, అనుమతులను పరిశీలించారు. అయితే ఈ హక్కు పత్రాలను సమర్పించేందుకు గత కొంతకాలంగా మొండికేస్తున్న ఆక్రమణదారులు.. ఎట్టకేలకు ఎలాంటి పత్రాలు లేకుండా ఖాళీ చేతులు, కొందరు అనుచరులతో అధికారుల ముందు హాజరయ్యారు. అయితే రెవెన్యూ, మునిసిపల్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ విచారణలో నిబ్బరపోయే విషయాలు బయటపడింది. సదరు వ్యక్తుల వద్ద ఆ భూమికి సంబంధించిన ఎలాంటి అధికారికంగా ధ్రువీకరించే పత్రాలు లేవని తేలింది. తొలుత 2001లో వెయ్యి గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న విద్యా సంస్థను కాలక్రమేనా నేటి వరకు ఎకరాల కొద్ది కైవసం చేసుకున్నట్టు.. సదరు విద్యాసంస్థ అనుచరులే మౌన అంగీకారం తెలిపారు. దీంతో అధికారులు అవాక్కయ్యారు. ఎలాంటి అధికారిక ధ్రువపత్రాలు లేకుండా ఇంతటి ఆక్రమ సామ్రాజ్యాన్ని ఎలా నెలకొల్పారోనని ముక్కున వేలేసుకున్నారు. ఈ క్రమంలో మండల రెవెన్యూ అధికారి సంధించిన ప్రశ్నల వర్షం కు ఆక్రమణదారులు బెంబలెత్తిపోయారు. తిరిగి ఏం సమాధానం చెప్పాలో తెలియక నీళ్లు నిములుకున్నారు. దీంతో ఆ స్థలం ప్రభుత్వాన్నిదేనని ప్రాథమిక అంచనాకు వచ్చిన అధికారులు ఇప్పటినుండి అట్టి ప్రదేశంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిందని కరాకండిగా తేల్చి చెప్పారు. మరో రెండు రోజులలో 14 నెంబర్ బస్తీలోని 609 సర్వే నెంబర్లో గల భూమిని పూర్తిస్థాయిలో సర్వే నిర్వహిస్తామని అధికారికంగా మండల రెవెన్యూ అధికారి తెలిపారు. మునిసిపల్ కమిషనర్ సైతం ఇప్పటికే ఈ నిర్మాణాలపై పలు నోటీసులను జారీ చేశారు. ఇప్పటి నుండి ఆ స్థలంలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన తీసుకుంటామని ఇద్దరు అధికారులు సంయుక్తంగా తెలిపినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ స్థలం ఇంత పెద్ద మొత్తంలో ఆక్రమణకు గురైందని ప్రాథమిక విచారణలో తేలిన.. రెవెన్యూ అధికారి కేవలం మౌఖిక ఆదేశాలతోనే సరిపెట్టడం వెనుక పలువురు అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని పూర ప్రజలు ముక్తకంఠంతో నినాదిస్తున్నారు. అనూహ్యంగా కొందరు రాజకీయ నాయకులు సైతం ఈ కబ్జా బాగోతంపై అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారు. ఇలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, మరోమారి జిల్లాలో ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడకుండా సదరు వ్యక్తుల పై కేసు నమోదు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు. అయితే ఎన్నో రాజకీయ, అధికారిక ఒత్తుళ్ళు ఎదురైనా.. కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడిన దేనికి జనకక.., వనకక.., నిర్భయంగా ఈ భాగోతాన్ని బయట పెట్టినందుకు ప్రజలు, ప్రముఖుల ప్రజాజ్యోతి దినపత్రికపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

# సంచాలకుల నియామకంపై.. ప్రభుత్వం నిర్లక్ష్యం..!

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 31, ప్రజాజ్యోతి :*

రాష్ట్రానికి మణిహారంల వెలుగొందుతున్న సింగరేణిలో.. సంచాలకుల నియామకం, తదుపరి కొనసాగింపు వ్యవహారాలపై తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోంది. సంవత్సరానికి 32 వేల కోట్ల టర్నోవర్, 40 వేల పైచిలుక ఉద్యోగులు కలిగిన సంస్థలో ప్రతి అంశము సమయానుసారం జరగాల్సి ఉంటుంది. కానీ సింగరేణిలో మాత్రం ఈ విషయాలపై సరైన కార్యాచరణ లేకుండా పోతుంది. దీంతో ఆయా స్థాయి ఉద్యోగులు మానసిక వేదనకు గురవుతున్నారు. వాస్తవానికి సంస్థ ఉద్యోగులపరంగా ఉన్నతమైన స్థానం సంచాలకులదే.. వీరికే స్థానచలనం, కొనసాగింపు, ఉద్యోగ భద్రతపైన ఇంతటి సంకోచిత పరిస్థితి నెలకొని ఉంటే.. ఇది కంపెనీ ఉనికికి మరింత ప్రమాదంగా మారే అవకాశం ఉంది.

**భద్రత లేని స్థానచలనాలు..**

ప్రస్తుతం సంస్థలో ఉద్యోగులు కొందరి అనైతిక చర్యల వల్ల చాలా క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. పై స్థాయిలో ఉన్న.. ఉన్నతాధికారులు, రాజకీయ నేతలను సంతృప్తి పరచకుంటే వేటు ప్రభావం తప్పడం లేదు. దీంతో కంపెనీలో ఎవరి ఉద్యోగం, స్థానచలనకు భద్రత లేకుండా పోతుంది. ఇది కిందిస్థాయి జనరల్ మజ్దూర్ ఉద్యోగుల నుండి డైరెక్టర్ల వరకు వర్తిస్తోంది. దీనికై సంస్థలో ఇప్పటికే ఎన్నో ప్రత్యక్ష ఉదాహరణలు ఉన్నాయి. గత కొంతకాలంగా సంస్థలో సమర్థత గల ఓ డైరెక్టర్ ఇలాంటి వేటుతోనే సతమతమవుతు.. విధులకు హాజరు కావడం లేదని పుకారు ఉంది. దీనిపై అధికారికంగా సింగరేణి యాజమాన్యం ఎలాంటి ప్రకటన చేయకపోవడంతో ఇదే నిజమన్న నిప్పు రాజుకుంది. దీంతో సింగరేణి, కోల్ ఇండియాలో.. ఓ సమర్థత గల అధికారిపై వేటు పడిందనే అంశా న్నె నిజమని ధృవీకరిస్తున్నారు. పైగా యాజమాన్యంలోని కీలక అధికారుల సైతం ఈ అంశంపై కొంతకాలంగా గోప్యత పాటిస్తూ రావడంతో.. రాష్ట్ర ప్రజలు సైతం "బాధ్యతగల అధికారి" పై వేటు పడిందనే చర్చించుకుంటున్నారు.

**కొనసాగింపు పై స్పష్టత ఏది..**

5 మంది సంచాలకుల విభాగంతో సింగరేణి కార్యకలాపాలు చేస్తుంది. అందులో డైరెక్టర్ పా, ఆపరేషన్, ప్రాజెక్ట్ & ప్లానింగ్, ఎలక్ట్రికల్ & మెకానికల్, ఫైనాన్స్. ప్రస్తుతం ఈ ఐదింటిలో ముగ్గురు డైరెక్టర్లు మాత్రమే ఉన్నారు. మిగిలినవి అదనపు బాధ్యతలతోనే కొనసాగుతున్నాయి. అయితే ప్రస్తుతం డైరెక్టర్ (పా), ప్రాజెక్ట్ & ప్లానింగ్ గా వ్యవహరిస్తున్న అధికారి గడువు నిన్నటితో ముగుస్తోంది. తదుపరిగా ఈ అధికారి డైరెక్టర్ స్థానంలో కొనసాగాలి అంటే.. ప్రభుత్వ ఆదేశాలతో తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ కోల్ నుండి సంయుక్తంగా ఓ బృందం ఏర్పడి డిపిసి (డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ) ని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ కమిటీ నిర్ధారణ మేరకే తదుపరిగా ఆ అధికారి డైరెక్టర్ హోదాలో కొనసాగాల్సి ఉంటుంది. అయితే ఈ కమిటీ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తోంది. దీంతో నేటినుండి ఆ సంచాలకుని స్థానంలో ఎవరు కొనసాగాలో సందిగ్ధత ఏర్పడింది. ఇప్పటికే ఈ డైరెక్టర్ తో పాటు ఎన్నికైన మరో డైరెక్టర్ పై అనైతిక వేటు పడడం వల్ల కార్మికులు, అధికారులు నిరుత్సాహానికి గురయ్యారు. ప్రస్తుతం ఉన్న డైరెక్టర్ కొనసాగింపు పై ప్రభుత్వం అధికారికంగా కమిటీ ఏర్పాటుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల.. ఉద్యోగులు మరింత ఆందోళన చెంది సంస్థ ఉన్నతికే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంది.

సింగరేణి కాలరీస్ అనేది ఒక ముఖ్యమైన ప్రభుత్వ రంగ సంస్థ ఇందులో డైరెక్టర్ల నియామకం సమయానుసారం జరగకపోతే సంస్థకు అనేక ముఖ్యమైన సమస్యలు, నష్టం ఏర్పడుతుంది.

అవి : **1. నిర్వహణలో లోపం :** కొత్త డైరెక్టర్లు నియమితులయ్యేలోపు, సంస్థ నిర్వహణ వ్యవస్థలో గ్యాప్ ఏర్పడుతుంది. ఈ గ్యాప్ కారణంగా నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం మరియు అనుభవ పరమైన సమర్థత లోపం ఉండవచ్చు.

**2. ప్రణాళికా నిర్దేశం లోపం :** డైరెక్టర్లు ప్రధాన ప్రణాళికలు, విధానాలు మరియు ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకునే బాధ్యతను వహిస్తారు. వారి నియామకం, కొనసాగింపు ప్రక్రియ ఆలస్యం కావడంతో, కొత్త ప్రాజెక్టులు లేదా వ్యూహాలు ఆలస్యం అవుతాయి.

**3. సంస్థ యొక్క నమ్మక నష్టపోవడం:** సమయానుసారం డైరెక్టర్ల నియామకం జరగకపోతే, ఈ అంశం ఉద్యోగులలో, పోటీతత్వ సంస్థలు మరియు పెట్టుబడిదారులలో నమ్మక లోపం కలిగిస్తుంది. దీని వల్ల సంస్థకు ఆర్థిక, మానసిక ఒత్తిడులు మరియు అనేక రకాలైన ఇబ్బందులు ఏర్పడవచ్చు.

**4. పాలసీ మార్పుల ఆపరేషన్:** కొత్త డైరెక్టర్లు పాత విధానాలను సమీక్షించి కొత్త మార్పులు చేర్చే అవకాశం ఉంటుంది. దీనితో, ముందుగా సెట్ అయిన పాలసీలు, కార్యాచరణలు చెల్లకపోవచ్చు. గత డైరెక్టర్లు అనుకున్న ప్రణాళికకు ఈ అంశం అడ్డుగా ఉంటుంది. దీంతో ఉత్పత్తి, ఉత్పాదకపై అత్యధికంగా ప్రభావం పడే అవకాశం ఉంది

ఈ కారణాల వల్ల డైరెక్టర్ల నియామకం, కొనసాగింపు చర్యలపై ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం సమయానుసారం బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. అలా జరగని క్రమంలో ఉత్పత్తి, ఉత్పాదకత.. కార్మికుల, రాష్ట్ర ప్రజల మన్ననలు పొందే విషయంలో సంస్థ, ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

# ఐటీడీఏ పథకాలతో గిరిజన కుటుంబాలు జీవనోపాధి వృద్ధి చేసుకోవాలి

**– కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*భద్రాచలం, జనవరి 31 ప్రజాజ్యోతి*





గిరిజనుల కోసం ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ పథకాలతో గిరిజన కుటుంబాలు జీవనోపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి తన చాంబర్ లో యూనిట్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జీసీసీ ద్వారా గిరిజనులు సేకరించే కరక్కాయ, ఇప్పపూలు, ఔషధగుణాలు కలిగిన గింజలు కొనుగోలు చేయడమే కాకుండా వాటిని మార్కెటింగ్ చేసుకునేలా ప్రతి డీఆర్డీవోలో ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి వారే సొంతంగా అమ్ముకునేలా యంత్రా లు సమకూరుస్తామని, వాటికి సం బంధించి గిరిజన మహిళలకు శిక్షణ కూడా అందించనున్నట్లు తెలిపారు. గిరిజన పాఠశాలల్లో చదివే పిల్లలకు ఇప్పపూలు సేకరణ గురించి అవగాహన కల్పించి వేసవి సెలవుల్లో ఇప్పపూల మొక్కలు నాటించి ప్లాంటేషన్లు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. ఎక్కువ మొత్తంలో ఇప్పపూలు సేకరించిన పిల్లలకు ప్రోత్సాహకాలు ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాఠశాల ల్లో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకోవాలని, ఏదైనా రిపేర్లు ఉంటే చేయించాలన్నారు. కరెంటు అవసరమైన చోట సోలార్ సౌకర్యం కల్పించాలన్నారు. గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి పొందేలా చూడాలని, జాబ్ కార్డు హోల్డర్లకు ఈజీఎస్ ద్వారా 100 రోజుల పని కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , డీడీ మణెమ్మ, ఎస్ఏసీ రవీంద్రనాథ్, ఆర్సీవో గురుకు లం నాగార్జునరావు, డీటీఆర్వో ఎస్ఆర్ లక్ష్మి నారాయణ, డీఎం జీసీసీ స మ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఉద్యానశాఖ అధికారి ఉదయ్కుమార్, జేడీ ఎం హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**ఐటీడీఏ క్యాంపస్ పరిశీలించిన కలెక్టర్**

ఐటీడీఏ కార్యాలయంలో క్యాంపస్ పరిసరాలను కలెక్టర్ జితేష్ పాటిల్ శుక్రవారం పరిశీలించారు. ఐటీడీఏ పక్కన గ్రౌండ్ లో వర్షం నీరు చేరకుండా ఇంకుడుగుంతలు ఏర్పాటు చేయాలని, కార్యాలయానికి వచ్చే సందర్శకులు సేదతీరడానికి పక్కనే ఉన్న పార్కును, ఐటీడీఏ క్యాంటీన్ ను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయాలని, ఉద్యోగుల పిల్లలు ఆడుకునేలా బ్యాట్మింటన్ కోర్టు ఏర్పాటు చేయాలని, నివాస గృహాల మరమ్మతులు చేయించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం రాశివనం పార్కు, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, పీఎంఆర్సీ కార్యాలయం, నాప్కిన్, మిల్లెట్ బిస్కెట్ యూనిట్, కోయబొమ్మల తయారీ కేంద్రాన్ని సందర్శించి వివిధ రకాల డిజైన్లలో తయారుచేసే కోయబొమ్మల శిక్షణ గిరిజన యువతకు అందించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు.

# ప్రభుత్వాలు మారినా మారని కాంట్రాక్టు కార్మికుల తలరాతలు

*ఇల్లెందు, జనవరి 31, ప్రజాజ్యోతి:*




ప్రభుత్వాలు మారినా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల తరగతులు మారలేదని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సంఘం గౌరవ అధ్యక్షుడు గుమ్మడి నర్సయ్య, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సూర్యం పేర్కొన్నారు. శుక్రవారం ఇల్లందులో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభ కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవన్ లో సంఘ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. వేతనాల పెంపుదల కాలేదని, చట్టబద్ధంగా రావలసిన హక్కులు గాని వేతన ఒప్పందాలు గానీ సింగరేణి యాజమాన్యం అమలు చేయడంలేదని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోకపోవడం 10 సంవత్సరాలు గడిచినప్పటికీ వేతన జీఓలను సవరించక పోవడం కాంట్రాక్టు కార్మికులు అత్యంత ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి ఎదుర్కొంటున్నారన్నారు. దాన ధర్మాల పేరిట, ఎమ్మెల్యేల నియోజకవర్గ అభివృద్ధి పేరిట విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్న సింగరేణి యాజమాన్యం పర్మినెంట్ కార్మికులతో పాటు సమానంగా పనిచేస్తూ సింగరేణికి వస్తున్న లాభాలలో కాంట్రాక్టు కార్మికుల శ్రమ కూడా ఉన్నదనే విషయాన్ని మరిచి కనీసం వారికి వేతనాలు పెంచే ఆలోచన కూడా సింగరేణి యాజమాన్యం చేయకపోవడం అత్యంత దుర్మార్గమైన విషయని తెలిపారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలం గడిచినప్పటికీ వేతనాల పెంపుదల చేయకపోవడం కాంట్రాక్టు కార్మికులను ఆందోళనకు గురిచేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచే విధంగా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కాంట్రాక్టు కార్మికులకు కేటాయించాలని వేజ్ బోర్డు ఒప్పందాలను కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా ఐక్యంగా తమ హక్కుల సాధనకై నిలబడాలని పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తోకల రమేష్, ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి పెద్దబోయిన సతీష్, కోశాధికారి సివై. పుల్లయ్య, ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, రాష్ట్ర నాయకులు, యం. చంద్రశేఖర్, మూడు సంజీవ్, కొత్తపల్లి రఘు, రాజశేఖర్, అమర్లపూడి శరత్ టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, గురునాథం, బాలు, మంద పద్మ, దుర్గ, సుమిత్ర, లింగమూర్తి, కృష్ణ, నిర్మల వీరమ్మ, రామ్ కుమార్, ప్రసాద్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఖాజా గౌస్

*ఇల్లందు, జనవరి 31, ప్రజాజ్యోతి:*




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగం గా ఢిల్లీ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి షీలా దిక్షిత్ కుమారుడు సందీప్ దిక్షిత్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల కో – అబ్జర్వర్ యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఢిల్లీ ప్రజలు అలోచించి కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిలుకపల్లి రమేష్ కు ఘన సన్మానం

*ఇల్లందు, జనవరి 31, ప్రజాజ్యోతి:*

మండలంలోని 21 పిట్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలుకపల్లి రమేష్ ఉద్యోగ విరమణను పురస్కరించుకొని శుక్రవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఖమ్మం జిల్లా యువజన నాయకుడు బోడెపూడి రాజా, సీనియర్ పాత్రికేయుడు కొత్త వెంకటేశ్వర్లు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. రమేష్ జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పాల్గొన్నారు.




# ఆలయ నిర్మాణానికి భూమి పూజ



*మణుగూరు, జనవరి 31, (ప్రజాజ్యోతి):*

మండలంలోని సమితిసింగారం పంచాయతీ పరిధిలోని వాసవీ నగర్ లో నిర్మించనున్న వాసవీ అమ్మవారి ఆలయ నిర్మాణానికి పట్టణ పుర ప్రముఖులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సంధర్బంగా వేద మంత్రోచ్చరణలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన వాసవీ మాత అమ్మవారికి ప్రత్యేక ఆలయం నిర్మించాలనే సంకల్పంతో వాసవీ నగర్ లో అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# పదవి విరమణ సన్మాన కార్యక్రమం



*రుద్రంపూర్ సింగరేణి జనవరి 31 ప్రజా జ్యోతి*

హెడ్ ఆఫీస్ కార్పొరేట్ నందు వెల్ఫేర్ ఆర్.సి,జి.ఎం గా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేయుచున్న కె.శ్రీనివాసరావు,సింగరేణి సంస్థ నందు వెల్ఫేర్ ఆఫీసర్ గా ఉద్యోగాన్ని ప్రారంభించి, జి.ఎం, వెల్ఫేర్ & ఆర్.సి గా కార్పొరేట్ నందు పదవి విరమణ చేయుచున్న సందర్భంగా సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, కొత్తగూడెం ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో, హెడ్ ఆఫీస్ లోని కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది వ వెల్ఫేర్ ఆఫీసర్ నుండి అంచెలంచెలుగా ఎదిగి సింగరేణి సంస్థ జిఎం వెల్ఫేర్ అండ్ ఆర్ సి గా పదవులు నిర్వహిస్తూ కార్పొరేట్ హెడ్ ఆఫీస్ నందు పదవి విరమణ చేయుచున్న వారికి అభినందనలతో పాటు ఆరోగ్యం మంచిగా ఉండాలని రజాక్ ఆకాంక్షిస్తూ, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కె.శ్రీనివాస్ రావు కు అభినందనలతోపాటు ఆయురారోగ్యాలు ఉండాలని దేవుని కోరుతున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో అధికారులు ఐటి జిఎం హరి శంకర్, ఎజిఎం మెయిన్ వర్క్ షాప్ రాజీవ్ కుమార్, ఆఫీస్ సిబ్బంది వరప్రసాద్, శ్రీనివాస్, పాస్ నైట్, కోటేశ్వరరావు,ట్రెజరర్ బీముడు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శిలు,ఎం.డి సత్తార్ పాష,శనిగరపు కుమార్, కే నట్రాజ్, డి శంకర్ బాబు, ఐఎన్టియుసి నాయకులు కలవల శ్రీనివాస్, సీతారామరాజు, యాకుబుద్దీన్, బాబుదిన్, కొప్పుల కుమార్, భాను కమల్, భరత్, చందులాల్, అధర్ శ్రీనివాసరావు ఎస్. ప్రభాకర్, కే కుమార్, సంజయ్, అల్తాఫ్, కాంపల్లి శ్రీనివాస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, ఐఎన్టియుసి నాయకులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు

*ఇల్లెందు, జనవరి 31, ప్రజాజ్యోతి:*



ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కోడ్ అమలులో ఉన్నందున కోడ్ ను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ కోట రవికుమార్ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాయంలో ఆయన విలేరులతో మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఎన్నికలు ఉన్నాయని, మార్చి మూడవ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలలో గోడపత్రికలు బ్యానర్లు, తదితర ప్రచార పోస్టర్లను తొలగించామని, రైల్వే స్టేషన్, బస్టాండ్లు, ఇంటి ప్రహరీ గోడలపై కూడా ఏటువంటి పోస్టర్లు అంటించరాదని తెలిపారు. అలా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## జీసిసిలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

–పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఇల్లెందు, జనవరి 31, ప్రజాజ్యోతి:**

ఇల్లెందు పట్టణంలోని జిసిసి కార్యాలయం ఆవరణలో మైసమ్మ తల్లి, పోతు రాజు విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో నిర్మించిన దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా గత రెండు రోజులుగా ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు, పవిత్ర జలాలతో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనను చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఇల్లందు ఎమ్మెల్యే గోరం కనకయ్య పాల్గొని పూజ లను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిసిసి మేనేజర్ నరసింహారావు, జిసిసి కార్యాలయ సిబ్బంది, హమాలీలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

**భద్రాచలం, జనవరి 31 (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం శ్రీసీతారామచం ద్రస్వామి దేవస్థానంలో శుక్ర వారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయా రుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్య హోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్య కల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

## టీజి టీటీఫ్ మండలం శాఖ నూతన కమిటీ ఎన్నిక

**టేకులపల్లి, జనవరి 31,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండల కేంద్రంలో టీజిటీటీఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి గురువారం మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బి పుల్ సింగ్, ప్రధాన కార్యదర్శి టీ. రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంస్థలను ప్రస్తావిస్తూ ఏహెచ్ఆర్ఏ జీవో ను వెంటనే ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెం 3 పెండింగ్లో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడి ఉపాధ్యాయులకు న్యాయం జరిగే దిశగా పోరాడుతామని, అలాగే ఉపాధ్యాయులు ఎటువంటి ఇబ్బందుల్లో ఉన్న ఆదుకునే దిశగా ఉంటామని, టీజీ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాకు అప్పజె ప్పిన బాధ్యతలు హోము చేయకుండా నిరంతరం సమస్యల కోసం పోరాడు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకర్, రమేష్ బాబు, బన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుని కుమార్తే వివాహ వేడుకలలో పూర్వ మిత్రుల కలయిక

**దమ్మపేట,జనవరి31 (ప్రజాజ్యోతి ):**



మండల కేంద్రంలోని అర్బన్ కాలని వాసి అయిన మారం సుబ్బారావు కుమార్తే వివాహ వేడుక శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1989–90 సంవత్సరాలలో పదవత రగతి చదివిన సుబ్బారావు ఆనాటి తన బాల్య స్నేహితులను వివాహా వేడుకలకు ఆహ్వానించిన క్రమంలో వారందరూ కలసి వివాహా వేడుక లలో సుబ్బారావు కు చేదోడు ,వాదో డుగా ఉంటూ చేసిన సందడి అక్కడి చూపరులను విశేషంగా ఆకట్టుకుం ది.ఈ సందర్భంగా ఆయన బాల్య మి త్రుడు,అక్షరం పత్రిక పాత్రికేయులు ఎస్ కే ఖాసీం మాట్లాడుతూ జీవి తంలో ఎంతమంది మిత్రులతో పయ నం చేసిన బాల్య మిత్రులను కలసిన ప్పుడు ఉండే సంతోషం వేరని ఆనం దం వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల తరువాత తమ మిత్రబృందం సభ్యు లు ఈ వివాహవేడుక వేదికగా మర లా కలుసుకోవడంతో పాత జ్ఞాపకా లను,బాల్యంలో చేసిన అల్లరి పనుల ను నెమరువేసుకున్నామని అన్నా రు. ఈ వేడుకలలో దారా వెంకటరామా రావు,ఎస్డీ రషీద్,బుర్రి సత్యనారా యణ, చీమకుర్తి యుగంధర్, అద్దంకి స ర్వేశ్వ ర రావు, ప్రసాద్, సురేష్, చి ట్రోతు శ్రీనివాసరావు, దశరధయ్య తధితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో విన్నూతనంగా నిజాయితీ షాప్ ప్రారంభం






**పాల్వంచ, జనవరి 31(ప్రజా జ్యోతి ):**

పాల్వంచ నారాయణ పాఠశాల లో శుక్రవారం విన్నూతనంగా 'హానెస్టీ షాప్ (నిజాయితీ షాప్) ను నారాయణ పాఠశాలల ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వేములపల్లి స్వాతి లక్ష్మి ,ఖమ్మం జోన్ ఏ. జి. ఎం సూరపనేని యోగ రాంకి ప్రారంభించారు. ప్రస్తుత ప్రపంచంలో నిజాయతీకి చోటు ఉందా, ఈ ప్రశ్న అడి గితే ఎక్కువ శాతం మంది నుంచి లేదనే సమాధానమే ఎదురయ్యే అవకాశం ఉందని, ఇలాంటి భావనను తొలగించడానికి, విలువలతో కూడిన విద్యతో పాటు నిజాయితీతో కూడిన విలువల గురించి ఆచరణాత్మకంగా చెప్పేందుకు నారాయణ పాల్వంచ శాఖలో తమ విద్యార్థులకు విన్నూతనంగా 'హానెస్టీ షాప్ అనే నూతన ప్రయోగానికి శ్రీకారం చుట్టామని నారాయణ పాఠశాలల ఖమ్మ జోన్ ఏ.జి.ఎం సూరపనేని యోగ రాంకి తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా నారాయణ పాఠశాలల ఈ చాంప్స్ ఆర్ అండ్ డి హెడ్ వేములపల్లి స్వాతి లక్ష్మి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ఉన్నతమైంది. ఈ సమ యంలో నేర్చుకున్న విషయాలే జీవితాంతం విద్యార్థిని నిలబెడతాయని.విలువ లతో కూడిన విద్యను నేర్చుకుని, విద్యార్థి ఉన్నత స్థాయికి వెళ్లాలని ప్రతి తల్లి దండ్రులు కోరుకుంటారని, అలాంటి మంచి పాఠశాలలను ఎంపిక చేసి అందులో చదివిస్తారని, ప్రస్తుత సమాజంలో విలువలను నేర్పించే శాతం తగ్గిపో యిందని, తమ నారాయణ పాఠశాలలోని విద్యార్థులకు నిజాయితీ, విలువలను నేర్పించాల్సిన ఆవశ్యకత గుర్తించి 'హానెస్టీ షాప్ ను విద్యార్థుల్లో నిజాయితీని పెంపొందించే ప్రయత్నంగా ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పూరేటి నరసింహరావు మాట్లాడుతూ 'హానెస్టీ షాప్ లో సేల్స్ మ్యాన్ ఉండరని,విద్యార్థులు తమకు ఇష్టమైన వస్తువులను ఎంపిక చేసుకొని,టేబుల్ లపై ఉంచిన బాక్స్ లో వస్తువుకు ప్రదర్శించబడిన ధరల జాబితా ఆధారంగా చెల్లించవచ్చు అని ఇలాంటి అర్థవంతమైన కార్యక్ర మాన్ని నిర్వహించడంలో తల్లితండ్రుల సహకారం,ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా ఖమ్మం నారాయణ పాఠ శాలల ఇసిసి వినోద లక్ష్మి మాట్లాడుతూ క్రమశిక్షణ, నిజాయితీ, నైతికవిలువలు వంటి మంచి లక్షణాలను విద్యార్థులలో వృద్ధి చెందడానికి నిజాయితీ షాప్ ఉప యోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఈ–డ్స్ కోఆర్డినేటర్ నీలిమ,సాఫ్ట్ స్కిల్ ఆర్.ఎస్.టి లక్ పతి,సాఫ్ట్ స్కిల్ ట్రైనర్లు నరేష్,యెస్వంత్, ఈ–టెక్నో ఎడి రామకృష్ణ,ఈచాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ,మల్లేష్, సుజిత్,అనూష,దీప్తి, కీర్తి,ప్రీతీ, సురేష్ ,రమేష్,రత్నం,శైలజ, కళ్యాణి,రహీమా,శ్రీలత,అలియా, నాగ రాణి,ఉషా ,అఫ్రీన్, జాహ్నవి, జి.అనూష,నిఖిల,కావ్య,స్రవంతి, సరిత,స్వాతి, దుర్గా ప్రసాద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,జనవరి 31,ప్రజాజ్యోతి :**

టేకులపల్లి మండలం నికి బొమ్మనపల్లి గ్రామంలోని యాసా రపు రాజేంద్ర కుమా రుడు వివాహ కార్యక్ర మానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇది గణేష్, బుర్ర ధర్మయ్య, యాసరపు మహేష్, బొడ్డు అశోక్, హరి, కోరం హనుమంతు, శివాజీ తదితరులు పాలొగొన్నారు.

